## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**షాబాద్, మే 2, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష యత్తు ఉంటుందని మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. 10వ తరగతి పరీక్షలో షాబాద్ కేజీబీవీ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అనూష 9.5 సాధించింది. దీంతో బుధవారం అనూషను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త






**మేడ్చల్, మే 2. ప్రభాతవార్త :** ప్రతి ఓటరు ఓటు వేసేలా సెర్ప్ సిబ్బంది ప్రజలకు ఓటు హక్కుపై వివరించాలని డిఆర్‌డిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శేఖర్ తెలిపారు. మేడ్చల్‌లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం ఓటు వినియోగంపై మండల మహిళా సమాఖ్య కమ్యూనిటీ కో ఆర్డీనేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్,సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు పనిచేయాలని వికారాబాద్ అదనపు కలెక్టర్,సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు.గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మే 3వ తేది నుండి హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తూ చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సెక్టోరల్ ,రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్,బూత్ స్థాయి అధికారులు, తహసీల్దారుల ఫోన్ నెంబర్లను ప్రదర్శించాలని తెలిపారు. అదనపు కలెక్టర్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సాజిదా బేగం,వికారాబాద్ తహసీల్దార్,లక్ష్మీనారాయణలు ఉన్నారు.

## ర్యాండమైజేషన్ పూర్తియిన బ్యాలెట్ యూనిట్ల తరలింపు



ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ చేస్తున్న కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** మొదటి స్థాయి తనిఖీ పూర్తి అయిన బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా నియోజవర్గాలకు కేటాయించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం తహసీల్దార్ ఆవరణలోని ఈవీఎం గిడ్డంగిలో బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ర్యాండమైజేషన్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలకు పోలింగ్ అవసరాల మేరకు ఎన్నికల సంఘం జిల్లాకు అదనంగా 2వేల బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించడం జరిగిందన్నారు.బ్యాలెట్ యూనిట్లను మొదటి స్థాయి తనిఖీ చేసిన అనంతరం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్,ఈడిఎం మహమూద్ ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్ ,శ్రీరామ్, మహిపాల్,వినోద్ యాసిన్‌లు,పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నందివనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీశైలం

**యాచారం మే2,ప్రభాతవార్త :** నందివనపర్తి బీఆర్ఎస్ నూతన గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు.గురువారం యాచారం మండల పరిధిలోని నందివనపరినత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్,ఉప సర్పంచ్ మూడెళ్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. నూతన కార్యవర్గంలో గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండాపురం శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా బర్ల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శిగా యాంజాల చంద్రకాంత్, ప్రచార కార్యదర్శిగా నిట్టి బీరప్ప ,కోశాధికారిగా శేఖర్,ముఖ్యసలహాదారుగా వర్త్యావత్ రాజు నాయక్,మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి,యంజాల యాదయ్య,సామ బాలకృష్ణ, యంజాల వెంకటేష్,యూత్ కమిటీ అధ్యక్షుడు పంది వంశీ, ఉపాధ్యక్షుడు భాషమోని లింగం, ప్రధాన కార్యదర్శి గడాల క్రాంతి కుమార్,ప్రచార కార్యదర్శిగా ములి శివ కుమార్, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తామని,తమపై నమ్మకం విశ్వాసంతో ఎన్నికచేపడ్డ పార్టీ పేదలకు సీనియర్లకు కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నర్సిరెడ్డి, గడల నారాయణ, గడల అనంతం, ఇంజల మల్ల దాస్ పాల్గొన్నారు

## ముచ్చర్ల చందుకు ఘన సన్మానం

**యాచారం మే2,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి కాళ్ల జంగయ్యలు తెలిపారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ముచ్చర్ల నందు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి వీహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య స్థానికులు మరికొందరు కలిసి ఘనంగా సన్మానించారు.పదోతరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన ముచ్చర్ల చందుకు తంత్రి వెంకటరమణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో యంజాల అంజయ్య ,ముచర్ల నగేష్,పంది బుగ్గరాములు,పంది సుధాకర్,కొంగరి లింగం పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి అదనంగా బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటు

**రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్ : మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 2, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి 22మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో అదనంగ బ్యాలెట్ యూనిట్స్ సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి మల్కాజ్‌గిరి జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్‌లో 3029బ్యాలెట్ యూనిట్లను కేటాయించటం జరుగగా, నామినేషన్ల ప్రక్రియ అనంతరం 22మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనంగ బ్యాలెట్ యూనిట్లు యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామన్నారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్‌లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్ల యంత్రాలను కేటాయించటం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గంలో 591 పోలింగ్ కేంద్రాలకు 738బ్యాలెట్ యూనిట్లు కేటాయించగ, మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి 418పోలింగ్ కేంద్రాలకు 522బ్యాలెట్ యూనిట్లు, కుత్బుల్లాపూర్‌లో 592పోలింగ్ కేంద్రాలకు 740బ్యాలెట్ యూనిట్లు, కూకట్‌పల్లిలో 417పోలింగ్ కేంద్రాలకు 521బ్యాలెట్ యూనిట్లు, ఉప్పల్‌లో 407పోలింగ్ కేంద్రాలకు 508 బ్యాలెట్ యూనిట్లు మొత్తం 3029బ్యాలెట్ యూనిట్లను కేటాయించటం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగ ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించటం జరిగిందన్నారు. మొదటి సప్లిమెంటరీ ర్యాండమైజేషన్‌కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరిండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనంగా బ్యాలెట్ యూనిట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టిన జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి గౌతమ్,పాల్గొన్న తదితరులు

# లోక కళ్యాణ పంచకుండీయ యజ్ఞం

**మేడ్చల్, మే 2. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో పతంజలీ యోగ సమితి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లోక కళ్యాణ పంచ కుండీయ దేవయజ్ఞాన్ని గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భారతీయ ఆదర్శ సమాజ స్థాపన, పిల్లల భవిష్యత్ కోసం బాటలు వేయడానికి ప్రయత్నం చేస్తున్న సంస్కృతి పరిరక్షకులు, సాధకుల అఖండ విజయాన్ని కాంక్షిస్తూ ఈ మహా యజ్ఞీయ కార్యక్రమాన్ని జరిపినట్లు నిర్వహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 5 హోమ కుండీలతో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చని యోగ శిక్షకులు యజ్ఞం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొని దర్శించుకున్నారు. భక్తులకు అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో పతంజలీ యోగ సమితి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ రాష్ట్ర ప్రభారి శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, అయ్యప్ప స్వామి ఆలయ ఫౌండర్ నారెడ్డి నందారెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, ఉస్మానియా యూనివర్శిటి రిటైర్డ్ ప్రొఫెసర్ ఈటల సమ్మయ్య, ఎస్‌సిఈఆర్‌టీ రిటైర్డ్ ప్రొఫెసర్ దాస సాంబయ్య, కార్యక్రమ ఆర్గనైజర్ కిషోర్, పతంజలీ సమితి సభ్యులు ప్రకాష్ జోషి, దేవేందర్, సాయిబాబ, శాంతిలాల్, సునీల్, జ్యోతి, ప్రతిభ, పుష్ప. ప్రవీణ, నాగభూషణం, కృష్ణ మురారి, కవిరాజ్, తారఖ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన లోక కల్యాణ యజ్ఞం

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

**శామీర్‌పేట, మే 2, ప్రభాతవార్త** శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, లాల్‌గడిమలక్‌పేట్, తుర్కపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్ల నిమిత్తం పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి పరిశీలించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, లాల్‌గడిమలక్‌పేట్, తుర్కపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఆ తరువాత బిఎల్‌ఓలతో ఆమె మాట్లాడి ఓటర్ల స్లిప్పుల పంపిణీ గురించి ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన తగు ఏర్పాట్లను చేయాలని మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డికి ఆమె సూచించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నట్లు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ అధికారులకు, సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలని ఆమె సూచించారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికలు (పోలింగ్) జరుగనున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్దం చేస్తుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, గిర్దావర్ డి.కుమార్, బిఎల్‌ఓలు,పాల్గొన్నారు.



తుర్కపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రియాంక శుక్లా, పాల్గొన్న తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఆర్ఐ కుమార్,బిఎల్‌ఓలు

## హెడ్ కానిస్టేబుల్ కు స్వల్ప గాయాలు

**హెడ్‌కానిస్టేబుల్ పైకి దూసుకెళ్ళిన ఆటో**

**ఆటో డ్రైవర్ పరార్.. కేసు నమోదు చేసిన పోలీసులు**

**బషీరాబాద్,మే 02,ప్రభాతవార్త:** బషీరాబాద్ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మల్లేష్ నుఆటో గుద్దటంతో స్వల్ప గాయాలయ్యాయి.బషీరాబాద్ ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఇందర్చేడ్ నావంద్గి మార్గంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద గురువా రం విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వాహనాలు తనిఖీ చేస్తుండగా అదే సమయంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోడ్రైవర్ హెడ్ కానిస్టేబుల్‌ను గుద్ది పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు.స్వల్ప గాయాలైన మల్లేష్ ను అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యం చేయించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ ఎండి అసాం (45) పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఆటోను పోలీస్ స్టేషన్ కు తీసుకోవస్తాను అని వెళ్ళిన ఆటోడ్రైవర్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.

## కాంగ్రెస్‌లో చేరిన ఇతర పార్టీల నాయకులు

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :** ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నేతలు గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాలకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. కిషన్‌నగర్ గ్రామం నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా వచ్చే ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని, మన సీఎం రేవంత్‌రెడ్డి అందుకు సంబంధించిన కార్యచరణ మొత్తం సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు




సభలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాష, పాల్గొన్న పార్టీ నాయకులు ఎన్.బాలమల్లేశ్, డిజి సాయిలుగౌడ్, తదితరులు

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం : సయ్యద్‌పాష

**శామీర్‌పేట, మే 2, ప్రభాతవార్త** పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ పాష విమర్శించారు. గురువారం శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టులో లియోనియా ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.బాలమల్లేశ్ అధ్యక్షతన మేడే సభ జరిగింది. ఈ సందర్భంగ సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ దేశంలో పదేళ్ల పాటు అధికారం కొనసాగిస్తూ ప్రధాని నరేంద్రమోదీ కార్మిక వ్యతిరేక విధి విధానాలను అవలంభిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగ ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, లియోనియా ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోధీ ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ వమ్ము చేశారని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వటంలో, వ్యవసాయ రంగానికి సంబంధించిన నల్ల చట్టాలను నాడు రైతులను సంక్షోభానికి గురిచేశారన్నారు. ఈ మేడే సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.రవిచందర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి, దళితహక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె.సహదేవ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రాములుగౌడ్, శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేందర్‌ప్రసాద్, లియోనియా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకట్, రామకృష్ణరాజు, అజయ్,శ్రావణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో చికిత్స పొందుతూ వృద్దుడు మృతి

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** వడదెబ్బతో ఓవృద్దుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. సికింద్రాబాద్‌కు చెందిన హనుమంతు (72) ఇటీవల బిక్షాటన చేసుకుంటూ ఘట్‌కేసర్ పట్టణానికి వచ్చాడు. ఏప్రిల్ 27న వడదెబ్బకు గురై రహదారి పక్కన పడిఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించి కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. తనకు ఎవరు లేరని చాలా సంవత్సరాలుగా బిక్షాటన చేస్తూ కాలం గడుపుతున్నానని హనుమంతు వైద్య సిబ్బందికి తెలియజేశాడు. ఈమేరకు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి వైద్యుల సూచన మేరకు ఘట్‌కేసర్ పోలీసులు మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీలో చికిత్స పొందుతూ హనుమంతు ఈనెల 1న ఉదయం 7:30 గంటలకు మృతిచెందాడని పోలీసులకు సమాచారం అందింది. మృతుడు తెల్లచొక్కా ధరించి ఉన్నాడని బెల్లం రంగు ప్యాంట్ వేసుకొని ఉన్నాడని మెడలో ఎరుపుతాడుతో కట్టిన దేవునిజిల్లా ఉందని, గడ్డం తెలుపు రంగులో ఉందని పోలీసులు తెలిపారు. ఈమృతిపై కేసు నమోదు చేశామని ఎవరైనా హనుమంతుకు సంబంధించిన వారు ఉంటే ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని సీఐ సైదులు పేర్కొన్నారు.

## ఉప్పల్ స్టేడియం వద్ద ఎంపి ఎన్నికల స్వీప్ కార్యక్రమం




ఉప్పల్ స్టేడియం వద్ద ఎంపి ఎన్నికలతో స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 2, ప్రభాతవార్త** మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ జిల్లా పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగ విచ్చేసిన ఓటర్లకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్ స్టేడియం వద్ద జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సూచనలతో జిల్లా స్వీప్ టీమ్ అధికారులు ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి గౌతమ్ సూచనలతో ఉప్పల్ స్టేడియం వద్ద ప్రేక్షకుల, ఓటర్ల కోసం స్వీప్ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు,సిబ్బంది అవగాహన కల్పించారు. దేశం కోసం మీ ఓటు-మీ భవిషత్ నినాదంతో ప్రేక్షకులకు, పాదచారులకు, బయట కనపడిన వారికి ప్లెక్సీలు, బ్యానర్లు, బోర్డులు ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు,సిబ్బంది సూచించారు. నూతన ఓటర్లు యువతి,యువకులు,ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి, సిబ్బంది కోరారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన ఆర్‌పిఐ



సమావేశంలో మాట్లాడుతున్న బి.మహేష్‌బాబు

**సైఫాబాద్, మే 2 ప్రభాతవార్త:** గత దశాబ్ద కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిలేదని, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగించిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ), పలు దళిత, ప్రజా సంఘాలు ఆరోపించాయి. జెఎన్‌యు లాంటి విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లను అర్బన్ నక్సలైట్లు పేరుతో అణిచివేస్తున్నదని, హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థి మేధావులను ఆత్మహత్యలకు పురికొల్పుతున్నదని పార్టీ ఆరోపించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్‌బాబు, వివిధ సంఘాల నాయకులు జి.శంకర్, సనాఉల్లాఖాన్, సలీంబాషా, వడాల భాస్కర్, లింగస్వామి తదితరులు మాట్లాడుతూ ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మార్చి, దాని స్థానంలో మనుస్మృతిని తీసుకువస్తామని ఆ పార్టీ ఎంపిలే బహిరంగంగా ప్రకటిస్తున్నారని ఆరోపించారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చితే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్‌లు ఉండవని, ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీల ధారదత్తం చేస్తున్నదని వారు విమర్శించారు. బిజెపి మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తున్నదన్నారు. దేశాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని తామంతా కాంగ్రెస్ పార్టీని బలపరుస్తున్నామని, రాజ్యాంగాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేపడతున్నామని వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు.. అన్నదానం

**కెపిహెచ్‌బి కాలనీ, మే 02, ప్రభాతవార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా హారతి పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కా ంగ్రెస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇంచార్జీ గిరిప్రసాద్‌రెడ్డిని స్థానిక కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, వాసుదేవరావు, భాస్కర్, షౌకత్‌అలీమున్నా పాల్గొన్నారు.

### టిఎన్‌జిఓ అధ్యక్షుడు ఆధ్వర్యంలో అన్నదానం

**గన్‌ఫౌండ్రి,మే 2 ప్రభాతవార్త:** టిఎన్‌జిఓ యూనియన్,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్,నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్,సేవరత్నా,టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు. సంపూర్ణ మద్దతుతో సర్వశక్తిమంతుడు తనను ప్రతి సామాజిక కార్యక్రమాలల్లో ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ ,జిల్లా ప్రతినిధులు కుర్రాడి శ్రీనివాస్, శంకర్,ఏ.వి. శ్రీధర్, మొహమ్మద్ అబ్దుల్‌వహీద్,ఆసుపత్రి యూనిట్ కార్యదర్శి చంద్రశేఖర్‌తదితరులు పాల్గొన్నారు.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.కాగాహైదరాబాద్ జిల్లాలో వివిధ శాఖల్లో విధులను నిర్వహిస్తున్న ఉద్యోగులకు పదినెలలుగా పాసైపెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్ బకాయిలు,మెడికల్ రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయడంలేదని జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.జూన్‌మాసం లో స్కూల్ డ్రెస్సులు,కళాశాల అడ్మిషన్లు,ఇతర అత్యవసర పనులకు డబ్బు అవసరమవుతుందన్నారు.తక్షణమే ప్రభు త్వ తగిన చర్యలు తీసుకుని ఉద్యోగులకు రావాల్సిన సరెండర్, ఇక్రిమెంట్లు,మెడికల్‌రీయంబర్స్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు.అందుకు ప్రభుత్వం కూడా ధైర్యం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌వీ మోసపూరిత వాగ్దానాలు

**- బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంఛార్జీ బాల్‌రాజ్**

**- విలేకరుల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :** అబద్ధాపు హామీలు, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు మూడు నెలలకే చీదరించుకుంటున్నారని పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంఛార్జీ దుదీమెట్ల బాల్‌రాజ్ కాంగ్రెస్ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంఛార్జీ బాల్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగానికి సహితం సిద్ధపడిన కేసీఆర్‌ని విమర్శించే అర్హత లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలకు కాంగ్రెస్ మోసపూరిత వైఖరి స్పష్టమైందని, అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. 13 అంశాలతో 6 గ్యారంటీల స్కీమ్ తీసుకువచ్చి ప్రజలను నిలువున మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతన్నలకు ఇచ్చిన హామీలు ఎక్కడి పోయాయని ఆయన ప్రశ్నించారు. పంటకు 500 బోనస్, కౌలు రైతులకు 12వేల రూపాయలు ఎందుకు ఇవ్వాడం లేదని ఆయన కాంగ్రెస్ పార్టీని నిలదీశారు. రాష్ట్రంలో, దేశంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తేనే వారు 6 గ్యారంటీలు అమలు చేస్తారని లేదాంటే అంతే అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తే నేడు రేవంత్‌రెడ్డిని వాటిని నిలిపివేశారని అన్నారు. కళ్యాణలక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నిలిపి పేద ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నాడని మండిపడ్డారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, ఎస్సీ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబల్‌నాయక్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్ అద్దు, మహిళా నేత రాజ్యాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### కార్యకలాపాల్లో వృద్ధిని సాధించడమే లక్ష్యం

**శామీర్‌పేట మే2,ప్రభాతవార్త:** పంపులు,వాల్వుల ఉత్పత్తిలో ప్రత్యేకత సాధించిన కెఎస్‌బి లిమిటెడ్ తన కార్యకలాపాల్లో ఒకవైపు వృద్ధిని,మరోవైపు స్థిరత్వానినన కూడా చూపిస్తూ 2024 మొదటి త్రైమాసికం ఫలితాలను విజయవంతంగా ప్రకటించింది.2024 క్యూ 1 అమ్మకాల ఆదాయం రూ.544.2 కోట్లు ఇది 2023 క్యూ1లో ఇదే సమయంతో పోలిస్తే 11.2శాతం ఎక్కువని వెల్లడించింది.

## విద్యార్థుల అభిరుచులకనుగుణంగా ప్రోత్సాహించాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 2 ప్రభాతవార్త**

విదార్థుల్లో దాగివున్న సృజనాత్మకకు అనుగుణంగా బోధన నిర్వహించడం ద్వారా ఉత్తమ ఫలితాల సాధన మరింత సులభమవుతుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. చింతల్ నవజ్యోతి హైస్కూల్ విద్యార్థులు పదవతరగతి ఫలితాలలో పెద్దఎత్తున ర్యాంకులు సాధించిన సందర్భంగా పాఠశాల ఛైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి ఫలితాలలో ఉత్తమఫలితాలను సాధించిన విద్యార్థులకు ఆయన చేతులమీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఒక్కవిజయంతో సరిపెట్టుకోకుండా ఇదేస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నవజ్యోతి హైస్కూల్ ఛైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిర రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డినగర్ వైఎంఎస్ కాలనీ, పట్వారీనగర్, ఆదర్శనగర్ బ్రాంచ్ విద్యార్థులు ఘనవిజయం సాధించారని తెలిపారు. గత 40ఏళ్లుగా విద్యార్థులకు ఉత్తమబోధనను అందించడంలో నవజ్యోతి విద్యాసంస్థలు అంకితభావంతో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అదిత్య కృష్ణారెడ్డి, బి.రూపాంజలి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**ఠగూర్ హైస్కూల్ విద్యార్థులకు అభినందన**

తల్లిదండ్రులు , ఉపాధాయులు విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంద్వారానే ఉత్తమ ఫలితాలను సాధించే అవకాశం వుంటుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. గురువారం గాంధీనగర్ ఠాగూర్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు ర్యాంకులు సాధించిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండారు సాయికుమార్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్ కలిసి అభినందించారు. ఈసందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ ఠాగూర్ హైస్కూల్ గత కొన్ని దశాబ్దాలుగా ఉత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు బోధనను అందించడంతో పాటు రెడ్‌క్రాస్‌వంటి సేవాకార్యక్రమాలలో తనదైన ప్రత్యేకతను సాధిస్తుందని అభినందించారు.ఈసందర్భంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వివేకానంద్ ప్రత్యేకంగా అభ ఇనందిచారు.కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ నిర్వాహకులు చైతన్య కుమార్, సమాజిక కార్యకర్త నారాయణ , బందారు నేహ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ చింతల్ నవజ్యోతి విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## బాక్స్‌డ్రైయిన్‌ను తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదు

**-కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి**



బాక్స్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, మే 2 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియ కాలనీ నుంచి వడ్డెర బస్తీ వరకు సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన బాక్స్ డ్రెయిన్‌ను తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం జనప్రియ కాలనీ నుంచి వడ్డెరబస్తీ వరకు బాక్స్ డ్రెయిన్‌ను జిహెచ్‌ఎంసి నిధులతో నిర్మించడం జరిగింది. అయితే కొద్ది రోజులుగా వైఎస్ఆర్ గార్డెన్ వెనుక వైపు భూ యజమాని జిహెచ్‌ఎంసి నిర్మించిన బాక్స్ డ్రెయిన్‌ను కాదని తమకు అనుకూలంగా ఉండేలా తానే స్వంతంగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నారని దీని వల్ల గతంలో వలె దాదాపు 22 కాలనీలు వరదముంపుకు గురయ్యే ప్రమాదముందని ఆయా కాలనీవాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయడంతో గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు చేపడితే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్మించిన బాక్స్ డ్రెయిన్‌ను తొలగిస్తే ఊరుకునేది లేదని, గతంలో సదరు యజమాని ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. బాక్స్ డ్రెయిన్ పక్క నుంచి 30 ఫీట్ల రోడ్డును నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనప్రియ అపార్ట్‌మెంటు వాసులు, సాయినగర్ కాలనీ, వెడ్డెర బస్తీ, భాగ్యనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పార్టీని వీడితే నష్టమేమి లేదు

**-పార్టీకి వెన్నుపోటు పొడిచిన రాగులను ప్రజలు క్షమించరు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జక్కిడి తదితరులు

**వనస్థలిపురం, మే 2 ప్రభాతవార్త :** వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి జరిగే నష్టమేమి లేదని సీనియర్ నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం సీనియర్లకు కాకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వెంకటేశ్వర్‌రెడ్డి కార్పొరేటర్ టికెట్ ఇస్తే నాయకులు, కార్యకర్తలు కష్టపడి కార్పొరేటర్‌గా గెలిపించామన్నారు. సిద్ధాంతాలు పక్కనబెట్టి కన్న తల్లి లాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వెంకటేశ్వర్‌రెడ్డిని ప్రజలు క్షమించరని అన్నారు. మొదటినుండి ఆయనకు పార్టీ మారే ధోరణిలో ఉన్నాడని చివరకు నైజం బయట పడిందన్నారు. కార్పొరేటర్ పార్టీ మారినంత మాత్రాన నష్టం జరిగేదేమిదేమి లేదన్నారు. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధిష్టానంపై సైతం ఆలోచించాల్సిన అవసరముందని, పార్టీ ఉండి, పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కల్పిస్తు బాగుంటదని అన్నారు. ఇలాంటి వ్యక్తులు పార్టీలో ఉంటే పార్టీకి మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్‌కుమార్, చిన్నా యాదవ్, భగీరథ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ సీనియర్ నేత గురుచరణ్‌సింగ్ కన్నుమూత

**-నివాళులర్పించిన పార్టీ ముఖ్యులు**

**చిక్కడపల్లి, మే 2ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సీనియర్ నేత, అడిక్‌మెట్ డివిజన్ నాయకుడు గురుచరణ్‌సింగ్ గురువారం కన్నుమూశారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం తుదిశ్వాసవిడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నేత, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అడిక్‌మెట్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఘనంగా నివాళులు అర్పించారు. గురచరణ్‌సింగ్ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, ముఖ్యంగా మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి సహచరుడిగా ఉంటూ విశేషంగా సేవలందించారన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నేతలు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్, కల్యాగోపి, ముదిగొండమురళీ, జావీద్ ఖాన్, గుర్మిత్‌సింగ్, బిక్షపతి, అస్లామ్, రజనీకాంత్‌గౌడ్, వీరారెడ్డి, జంగంగౌడ్, సత్యనారాయణ, అరుణ్, వెంకటేష్, రింకుసింగ్, నిఖిల్‌రెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## న్యాయవాదిపై సెక్సువల్ హెరాస్‌మెంట్ కేసు

**-మహిళ పట్ల అసభ్యప్రవర్తనతో షీటీమ్ చర్య**

**హైదరాబాద్, మే02, ప్రభాతవార్త :** కోర్టు ఆవరణలోనే ఒక మహిళ పట్ల అసభ్యపదజాలంతో, నీచ ప్రవర్తనతో రెచ్చిపోయిన న్యాయవాదిపై హెరాస్‌మెంట్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.., ప్రస్తుత న్యాయవాదీ, మాజీ ప్రభుత్వ న్యాయవాదీ అయిన ఏ.సంజయ్ కుమార్ కోర్టు ఆవరణలోనే తనతో న్యాయ పరమైన లావాదేవీ ఉన్న మహిళ పై బెదిరింపు చర్యకు దిగాడు. తన లైంగిక వాంఛలు తీర్చమంటూ ప్రతిరోజూ వెంటపడేవాడు. తాను చెప్పినట్లు ఆమె లొంగకపోవడంతో తన పరపతిని ఉపయోగించి ఆమెను బెదిరించేవాడు. దాంతో భయాందోళనకు గరైన బాధితురాలు, షీటీమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, నిందితుడు సంజయ్ కుమార్‌పై ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం సెక్సువల్ హెరాస్‌మెంట్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అంతే కాకుండా మహిళలను వేదించిన మరో ఏడుగురిపై హెరాస్‌మెంట్ కేసు నమోదు చేసి స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు షీటీమ్ పోలీసులు హాజరు పరిచారు. అనంతరం నిందితులని రిమాండుకు తరలించారు.

### ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**హయత్‌నగర్, మే 2 ప్రభాతవార్త:** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామం సర్వేనెంబరు 85 ఈర్లగుట్టలో కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈర్లగుట్టలో 15 సంవత్సరాల క్రితం పట్టాలు పొందిన 20 కుటుంబాలు ఇళ్ల నిర్మాణం చేసుకుని జీవనం సాగిస్తున్నాయన్నారు. కాగా పక్కనున్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని ఇళ్లున్న కొంతమంది ఆక్రమించి ఎలాంటి సర్టి ఫికెట్లు లేకున్నా అక్రమంగా ఇళ్లను నిర్మించుకుంటు న్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే అబ్దుల్లాపూర్‌మెట్ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూమి ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు విన్నవించారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన 5వ వార్డు యువకులు

**కంటోన్మెంట్,మే 2 ప్రభాతార్త:** కంటోనె ్మంట్ అసెంబ్లీ 5వ వార్డులోని రైల్వే కాలనీకి చెందిన 60 మంది యువకులు గురువారం కంటోనె ్మంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శంకర్, రాజయ్య, నాగరాజు, శ్రీనాథ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతి

**కంటోన్మెంట్,మే 2 ప్రభాతార్త:** గుర్తు తెలియని మహిళ మృతి చెందిన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ మారేడ్‌పల్లి ప్రధాన రోడ్డు మార్గంలోని మైసమ్మ దేవాలయం సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఓ ఆర్.ఎంపి.డాక్టర్ క్లీనిక్ వద్ద గత నెల 30న అనారోగ్యంతో పడి ఉన్నది. 50 నుంచి 53 సంవత ్సరాల వయసులో ఉన్న గుర్తు తెలియని మహిళా వెస్ట్ మారేడ్‌పల్లి ఆర్ఎంపి క్లీనిక్ వద్ద అనారోగ్యంతో పడిఉంది. విషయం తెలుసుకున్న మారేడ్‌పల్లి పోలీస్‌లు గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత ్సపొందుతూ ఈ నెల 1వ తేదీన మృతి చెందింది. శవాన్ని గాంధీ ఆసుపత్రిలో భద్రపర్చినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి సంబంధికులు ఎవరైనా ఉంటే మారేడ్‌పల్లి పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కేసును ఎస్ఐ లక్ష్మి నారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

### ఆకతాయికి దేహశుద్ధి..పోలీసులకు అప్పగింత..

**జగద్గిరిగుట్ట, మే 2, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం పరిధిలోని ఉషోదయ కాలనీలో గురువారం ఉదయం కాలనీలోని పార్క్ వద్ద ఒక యువకుడు పార్క్‌కు వచ్చే ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఇది గమనించిన స్థానికులు ఆకతాయిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఆ యువకున్ని స్తంభానికి కట్టివేసి స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది సకాలంలో చేరుకుని మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆకతాయిని పెట్రోలింగ్ వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సకాలంలో వెంటనే స్పందించిన కాలనీ యువకులను పోలీసులు అభినందించారు. కాలనీలలో అనుమాస్పదంగా ఎవరైతే తిరుగుతూ కనిపిస్తే పోలీసులకు సమాచాం ఇవ్వాలని కోరారు.

### వెంటనే స్పందించిన పోలీసులపై కాలనీ వాసుల హర్షం..

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకున్ని పట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది సమాచారం అందుకున్న వెంటనే చేరుకుని సదరు ఆకతాయిని అదుపులోకి తీసుకోవడంతో కాలనీ వాసులు పోలీసులకు అభినందనలు తెలిపారు.

### ఎన్నికల కోడ్ నేపథ్యంలో విస్తృత తనిఖీలు..

**పేట్ బషీరాబాద్, మే 2, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిహెచ్‌ఎంసి పరిధిలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో పెద్ద ఎత్తున అక్రమ మద్యం, నగదు పట్టుబడుతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌ఓటి పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం ప్రవాహాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బాచుపల్లి, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 4వేల లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. దీని విలువ రూ. 37లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# తమ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు

**-సిఎం జోక్యం చేసుకుని ప్రాణ రక్షణ కల్పించాలి**

**-తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సతీమణి సౌభాగ్యవతి, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సౌభాగ్యవతి. చిత్రంలో రాజేశ్వర్‌రావు కూడా ఉన్నారు.

**సైఫాబాద్, మే 2 ప్రభాతవార్త:** ఏలాంటి హక్కులు, పత్రాలు లేకుండా తమ నివాస స్థలంతో పాటు గ్రామంలోని వ్యవసాయ భూమిని కాజేయటానికి ప్రయత్నిస్తూ తమ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తుల నుంచి కాపాడాలని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు స్వర్గీయ పి.నారాయణరావు సతీమణి సౌభాగ్యవతి సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హిమాయత్‌నగర్‌లోని తన నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కుమారులు రాజేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, మనవడు సంకీర్తతో కలిసి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం, వాకాపూర్ గ్రామంలో తన భర్త నారాయణరావు తండ్రి తిరుమలరావు 1976 సంవత్సరంలోని నవంబరు నెలలో తన ముగ్గురు కుమారులకు 27 గుంటల స్థలాన్ని 9 గుంటల చొప్పున అందిరి సమక్షంలో పంచడం జరిగిందన్నారు. కాగా తాజాగా ఏ సంబంధం లేని కొంత మంది వ్యక్తులు, ఒక ప్రతిక విలేకరి వచ్చి ఐదు ఎకరాల భూమిని, ఇంటి స్థలాన్ని వదులుకొని వెళ్ళిపోవాలని జూలపల్లి పోలీసుల సమక్షంలో బెదిరించడమే కాకుండా 30 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని వారం తా కన్నీటి పర్యంతమైనారు. వారి అగడాలు, కబ్జాలపై విచారణ జరిపించాలని, వారి వల్ల తమ కుమారులు, మనవడికి ప్రాణ హాని ఉందని, తగిన రక్షణ కల్పించాలని, న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి, సిఎంకు విజ్ఞప్తి చేశారు.

## మోత్కుపల్లి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదు : విక్రమ్ యాదవ్ హెచ్చరిక**

**సైఫాబాద్, మే 2 ప్రభాతవార్త:** కా ంగ్రెస్ పార్టీకి చెందినవాడినని చెప్పుకుంటూ బిజెపికి మద్దతు ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగతో కలిసి మాదిగలకు ఎంపి టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచే చర్యలకు పాల్పడిందని మాజీ మంత్రి, కా ంగ్రెస్ పార్టీ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు చేసిన వ్యాఖ్యలను టి-పిసిసి ఓబిసి సెల్‌రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మోత్కుపల్లి అవాకులు చవాకులు పేలుతున్నారని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం బషీర్‌బాగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీనియర్ నాయకుడిగా మోత్కుపల్లిని గౌరవిస్తామని, కాని ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నాయని, పార్టీలోకి కొత్తగా చేరిన మోత్కుపల్లి పార్టీ సిద్ధాంతాలు తెలుసుకోకుండా ఇష్టానుసారంగా పార్టీపైన అక్కసు వెళ్ళగక్కడం క్షమించరాని నేరమని హెచ్చరించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు వరంగల్ లోక్‌సభ స్థానం కేటాయించడం ఏవిధంగా అన్యాయమవుతుందని?, మాదిగ జాతిలోని ఉపకులానికి చట్ట సభల్లో అడుగుపెట్టె అర్హత లేదా? అని ఆయన ప్రశ్నించారు. 30 సంవత్సరాలుగా మాదిగ జాతి, ఉప కులాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ప్రకటించిన కృష్ణమాదిగ ఉప కులాల గొంతు నొక్కె పనికి పూనుకోవడం దారుణమన్నారు. ఇప్పటికైన మోత్కుపల్లి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పాటుపడాలని సూచించారు.4వ తేదీన మాదిగలు, బిసిలు, కృష్ణమాదిగతో కలిసి దీక్ష, ధర్నాలు చేపడతామని ప్రకటించిన మోత్కుపల్లి విరమించుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరి కృష్ణమాదిగతో కలిసి పనిచేసుకోవాలని, అంతేకాని కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదని విక్రమ్ యాదవ్ హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు..

**నిజాంపేట్, మే 02 ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 26వ డివిజన్ శ్రీనివాస్‌నగర్ నందు గల శ్రీశ్రీశ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి వారి దేవాలయం వేడుకలు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ , స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, కమిటీ సభ్యుల ఆధరవ్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అయిన ఆ శ్రీనివాసుడిని కొలవడం ద్వారా ఆపదలు తొలగడంతోపాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్‌రెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, దశరథ్ స్వామి, అనిల్ కరుటూరి, డివిజన్ అధ్యక్షులు స్టాలిన్‌రెడ్డి, బొబ్బా శ్రీనివాస్, మేకల మధుసూదన్, బిక్షపతి, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు శిల్ప, యువ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

## కేంద్రంలో మోడి వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లను రద్దు చేయడం ఖాయం: మధుయాష్కి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మదుయాష్కి, తదితరులు

**మన్సూరాబాద్,మే 2 ప్రభాతవార్త:** కేంద్రంలో మోడి మరోసారి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను తొలగించడం ఖాయమని దీనిని గుర్తించుకుని ప్రజలు తమ ఓటు ను కాంగ్రెస్‌కు వేయాలని టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదుయాష్కి కోరారు. ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనస్థలిపురం బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల నుండి తెలంగాణకు చేసిందేమి లేదని దుయ్యబట్టారు. దేశమంతా మార్పు కోరుకుంటుందని, అదీ తెలంగాణతో మొదలై నేడు దేశమంతా కాంగ్రెస్ పాలన కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణలో ప్రజాపాలన ఏర్పాటయిన 4 నెలలలోనే ఎంతో మార్పు కనిపిస్తుందని, అందుకనే బిజెపి, బిఆర్ఎస్ నుండి నాయకులు తమ పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో మోడి దేశప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించడం జరిగిందన్నారు. నల్లధనం, యువతకు ఉద్యోగాల కల్పన, రైతులకు భరోసా వంటి హామీలు ఎమయ్యాయని బిజేపి నాయకులను ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ తీసుకున్న మల్కాజిగిరి పార్లమెంటరీ ఎన్నికల్లో ఎల్‌బినగర్ కీలమం కావాలని అందుకు ప్రతి ఒక్కరూ విజయసాధనలో భాగస్వాములు అవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ముద్దగౌని రాంమోహన్‌గౌడ్, ఫ్లోర్‌లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి,సుజాతనాయక్, గజ్జి భాస్కర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బయో...అధ్యయన్ 2కె 24 జాతీయ సదస్సుకు విశేష స్పందన

**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త :** నారాయణ గూడలోని అవంతి డిగ్రి అండ్ పీజీ కాలేజ్,అవంతి ఫార్మసీగుంతపల్లి ఆధ్వర్యంలో భాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం బయో... అధ్యయన్ 2కె 24 పై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ జాతీయ సదస్సుకు అవంతి ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. బాలాజి స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా.మోహన్‌రావు పాల్గొని జీవశాస్త్రం వైద్యంలో కృత్రిమ మేధస్సుపై దాని ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైన్స్,మెడికల్ రంగాల్లో ఉన్న అవకాశాలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. గౌరవ అతిథులుగా లీడ్స్ ఫార్మ చైర్మన్ అండ్ ఎండీ డా.బి.ప్రభాశంకర్ క్లీనికల్ ట్రయల్స్, ఫార్మసిస్ట్ ప్రాతపై వివరించారు.శ్రీనివాస లేబరెటరీస్ డైరెక్టర్ డా.వీరారెడ్డి మోడ్రన్ ట్రెండ్స్ అనలైసిస్ అండ్ సింథసిస్‌పై మాట్లాడారు.గాంధీ మెడికల్ కాలేజ్ రిసర్చ్ సైంటిస్ట్ డా.ఎ.రాజేందర్ బయో టెక్నాలజీ ఇంటర్ వెన్షన్ ఫర్ ప్రొడక్షన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్,ఇంపార్టెంట్ నోవెల్ మెతబాలిటీస్ పై ప్రసంగించారు. అనంతరం ఎన్ఐఎన్ సైంటిస్ట్ డా.సయ్యద్ ఎస్.వై.హెచ్ ఖాద్రి పోషకాహార లోపంపై సైన్స్‌లో కొనసాగుతున్న పరిశోధనల ఉద్దేశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ డైరెక్టర్ డా.జయప్రద, సీసీఎంబీ డా.రామ్‌జీ పావెలాతో పాటు కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా.మోహన్‌రావు, ఇతర ప్రముఖులు

## దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' పేరుతో సైనికదాడిని వెంటనే ఆపాలి

**చిక్కడపల్లి, మే 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' పేరుతో సైనికదాడిని వెంటనే ఆపాలని వక్తలు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'దేశం కార్పొరేట్లకు కగార్ యుద్ధంలో హిందూత్వ ఫాసిస్టు వ్యూహం' పేరుతో విప్లవ రచయితల సంఘం రూపొందింని పుస్తకాన్ని కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ సమున్నత, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆవిష్కరించారు. అరసవిల్లి క్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబటి నాగయ్య, ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దండకారణ్యంలో నుంచి ఆదివాసీలను వెళ్లగొట్టి ఆ సంపదను కార్పొరేట్‌లకు కట్టబెట్టేందుకే ఈ సైనికదాడి చేపట్టిందని, ఇందులో భాగంగానే ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో 290 సైనిక. పోలీసు క్యాంపులను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ ఆపరేషన్ కగార్ కేవలం కార్పొరేట్, హిందూ రాష్ట్ర తప్పితే మరేమి కాదని, ఇందుకోసమే దండకారణ్యంలో జరుగుతున్న మానవ హననంను ఆపాలని డిమాండ్ చేశారు.



పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం



చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ సన్మానిస్తున్న దృశ్యం

## వేసవిలో దప్పిక తీర్చడం అభినందనీయం

**మొయినాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఎండలు తీవ్రతమవుతున్న నేపథ్యంలో ప్రజలు అల్లాడుతున్న సమయంలో వారి దప్పికను తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలోని విజయరాజ్ ఠాగూర్ గార్డెన్ మేనేజర్ దేవులపల్లి రాకేష్‌గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. చిలుకూరు బాలాజీకి వచ్చే భక్తులతోపాటు తీవ్రమైన ఎండలతో సమమతమవుతున్న ప్రజల దప్పికను తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నప్పుడే భవిష్యత్తులో మంచి ప్రయోజకులవుతారని మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్‌గౌడ్‌తోపాటు విజయరాజ్ ఠాగూర్ గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె వెలుగు వచ్చింది.. సంబరాలు తెచ్చింది

### బుగ్గోనిగూడకు పున ప్రారంభించిన పల్లెవెలుగు ఎమ్మెల్యేకు గ్రామస్తుల కృతజ్ఞతలు


బుగ్గనిగూడలో బస్సును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నందిగామ, మే 2, ప్రభాతవార్త:** ఎన్నో రోజుల తర్వాత కానరాని పల్లెవెలుగు బస్సు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుణ్యమా అంటూ గురువారం నందిగామ మండలం బుగ్గోనిగూడకు వచ్చింది. ఇదివరలో పల్లెవెలుగు బస్సు నిలిచిపోవడంతో గ్రామీణ రైతులు విద్యార్థులు కార్మికులు వ్యాపారస్తులు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పల్లెవెలుగు బస్సును తిరిగి పునరుద్ధరించడంతో ఈ ప్రాంత గ్రామీణులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రవణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు పసుల బుచ్చయ్య మంకాల శ్రీశైలం బుగ్గ నరసింహులు, బుగ్గ శ్రీనివాస్ రాగులపల్లి శేఖర్ బుగ్గ బాస్కర్లు తదితరులు ఉన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ ఎంపిపి పాండు నాయక్

### పివిఆర్ సమక్షంలో కాషాయం కండువా వేసుకున్న వైనం


బిజెపిలో చేరిన మాజీ వైస్ ఎంపిపి పాండునాయక్

**నందిగామ, మే 2, ప్రభాతవార్త:** నందిగామ మండలం ఉమ్మడి మండలాల మాజీ వైస్ ఎంపిపి ధని స్ంగ్ తాండాకు చెందిన మెగావత్ పాండు నాయక్ గురువారం బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూ రు విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. కేంద్రంలో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు పాండు నాయక్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిజెపి ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు శక్తి కే ంద్ర ఇన్‌చార్జి పాతలావత్ హేమంత్ నాయక్ బిజెపి సీనియర్ నేత మోహన్ సింగ్ బిజెపి నాయకులు బుచ్చ య్య శివానంద్ రూప్‌సింగ్ హనుమంత్ యాదయ్య శ్రీకాంత్ తదిత రులు పాల్గొన్నారు.

## కారుదిగి హస్తం పార్టీలోకి..!

### కాంగ్రెస్‌లో చేరిన పిట్టలగూడ యువకులు


ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పిట్టలగూడ గ్రామ యువకులు

**నందిగామ, మే 2, ప్రభాతవార్త:** గతంలో కేసిఆర్ ప్రభుత్వంలో గుభాలించిన గులాబీ మండే ఎండలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల దెబ్బకు గులాబీ పూరేకులు వాడిపోయి రోజురోజుకు చావుకు దగ్గర పడుతున్నాయి. నందిగామ మండలం పిట్టలగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గంగిశెట్టి శ్రీను మహేందర్ శేఖర్ హరికాంత్‌తోపాటు మరికొంతమంది యువకులు గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి సాధారణ పూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి కొమ్ముకృష్ణ దేపల్లె కుమార్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగల నరసింహ ఏకుల అంజయ్య బిరాము జాంగారి రాములు సోమ లక్ష్మణ్ గంగిశెట్టి శ్రీశైలం జటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదశాత్తు సాంబర్‌లో పడి వ్యక్తికి గాయాలు

**ధారూర్, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్టార్ ఫ ంక్షన్ హాల్‌లో గురువారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం కార్యకర్తలు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశా రు. అందు లో భాగంగా మండల పరిధిలోని కుక్కింద గ్రామానికి చెందిన మల్లేశం అనే వ్యక్తి క్యూలైన్లో రాకుండా వంటపాత్రలవైపు వెళ్లి ప్రమాదవ శాత్తు సాంబ ర్‌లో పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతనిని వికారాబాద్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలక డగా ఉందని వైద్యులు తెలిపారు.

# బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లోకి వలసలు


కాంగ్రెస్‌లో పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

**కొత్తూర్, మే 2, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కొత్తూర్ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆంజనేయులుముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 50మంది తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి సీనియర్ నాయకుడు దయానంద్‌గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటి పథకాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. పథకాల ద్వారానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటి హామీలను నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి సహకరిసు ్తన్న నేతృత్వంలో ఆయన చేసే పనులకు ఆకర్శితులై పార్టీలోకి రావడం జరిగిందన్నారు. గత సీఎం కేసీఆర్ చేసిన పనులకు రాష్ట్రం మొత్తం అప్పులకుప్పగా మారిందన్నారు. దీంతో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని దింపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 3వ స్థానానికి చేరుకుంటుందన్నారు. రేవంత్‌రెడ్డి మార్గాన్ని నడుచుకుంటూ గ్రామాభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, మాజీ సర్పంచ్ రాందాస్‌నాయక్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, గట్టు నారాయణ, మున్నూరు కృష్ణ, గుండు శ్రీశైలం, గుండు రఘు, గుండు కుమార్, రఘు, మాదవరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


విలేకలరు సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

## అమ్మతోడు ఒట్టేసి చెబుతున్న పార్టీ మారే ప్రసక్తేలేదు

### పుకార్లు నమ్మవద్దు ఎమ్మెల్యే యాదయ్య

**నవాబుపేట.మే 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పార్టీ విడుతున్నట్లు వస్తున్న పుకార్లను నమ్మవద్దని చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పార్టీ నుంచి వలసలు వెళ్తున్న వారువారి స్వార్థం కోసం వెళ్తున్నారని వారితో పార్టీకి ఏలాంటి నష్టం లేదని అన్నారు. నిజాయితీ పరులైన కార్యకర్తలు నిజాయితీగా ఉన్నారని అన్నారు. పాతనీరుపోతే కొత్తనీరు వస్తుందని అన్నారు. వలస వెళ్లిన వారు ఎమ్మెల్యే కూడా పార్టీ మారుతున్నారనే పుకార్లు సృష్టించి పబ్బం గడుపుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తి లేదని అన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి మాజీ సర్పంచ్‌లు బలవంత్‌రెడ్డి నర్సింహారెడ్డి సీనియర్ నాయకులు పురుషోత్తం సుధాకర్‌రెడ్డి బుచ్చయ్య ఎల్‌టీగౌస్ భాస్కర్ ప్రభు విజయ్ శాంతకుమార్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సులో ప్రసవం..తల్లి బిడ్డా క్షేమం



అంబులెన్సులో బిడ్డకు జన్మనిచ్చిన మేఘన

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** పురిటినొప్పులతో బాధపడుతున్న ఓనిండు గర్భిణీని ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్సులో ప్రసవించిన సంఘటన ఘట్‌కేసర్‌లో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన గర్భిణీ మేఘన (22)కు పురిటి నొప్పులు రావడంతో 108కు పోన్ చేశారు. సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది ఈఎంటీ చిత్రం రవి, పైలట్ అంజనేయులు కొండాపూర్‌కు చేరుకొని అత్యవసర పరీక్షలు నిర్వహించగా కుటుంబసభ్యుల సూచన మేరకు నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ఘట్‌కేసర్‌కు సమీపంలో మేఘనకు పురిటినొప్పుల తీవ్రత ఎక్కువ అయ్యింది. ఆమె పరిస్థితిని గమనించిన ఈఎంటీ చిత్రం రవి 108 అత్యవసర విభాగంలో ఉన్న వైద్యున్ని సంప్రదించి అత్యవసర పరిస్థితిలో అంబులెన్సులోనే సాధారణ కాన్పు చేశారు. తల్లి బిడ్డా ఇద్దరు క్షేమంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని రవి తెలిపారు. కీసర 108 సిబ్బంది ఈఎంటీ చిత్రం రవి, పైలట్ అంజనేయులుకు మేఘన కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయులు లేకున్న పదిలో విజయం సాదించారు

### సల్బత్తాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు


పదిలో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు నేనావత్ రవికుమార్

**బంట్వారం, మే 2 (ప్రభాత వార్త):** గత రెండు రోజుల క్రితం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో సల్బత్తాపూర్ విద్యార్థులు భువనేశ్వర్ (5.7జీపీఏ), శివకుమార్ (5.5జీపీఏ) సత్తచాటారు. చదవాలన్న పట్టుదల ఉంటే ఎలాంటి అడ్డంకులు, పేదరికం అడ్డు రావని నిరూపించారు. ఈ విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. అయిన వీరంతా పాఠశాలలో గణితం, సాంఘిక శాస్త్రం, జీవశాస్త్రం, ఇంగ్లీషు, తెలుగు టీచర్లు లేనప్పటికీ ఉన్న ఇద్దరు టీచర్లు భౌతిక రసాయన శాస్త్రం మరియు హిందీ టీచర్లు అన్ని తామే అయి విద్యార్థులకు పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టులపై పట్టు పెరిగే విధంగా తీర్చిదిద్దారు. ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రుల ఉత్సాహంతో చదివించడం వల్ల ఉత్తీర్ణత సాధించినారు. ఈ ఫలితాల వల్ల సల్బత్తాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేనావత్ రవికుమార్ నాయక్ ఉపాధ్యాయుడు ప్రసాద్‌లను గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ నేపథ్యంలో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులచే పాఠశాలలో మొక్కలను నాటించారు.



లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్

## మల్కాజ్‌గిరి ఇంచార్జ్‌గా లక్ష్మారెడ్డి నియామకం

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ జనసమితి మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్‌గా మారం లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా టీజేఎస్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇస్తుందని క్రీయాశీలకంగా పనిచేస్తున్న నాయకులను పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లుగా నియమించినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన మారం లక్ష్మారెడ్డి టీజేఎస్ రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా ఉండటంతో ఆయనకు మల్కాజ్‌గిరి ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పార్టీ అధినేత కోదండరామ్ లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించారు.

## బాషానైపుణ్యాల అభివృద్ధికి వ్యూహాలు పద్ధతులు

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** ఆంగ్ల భోధనా విధానంలో నూతన పద్ధతులను అనుసరించాలని ఆంగ్ల విభాగ ఆచార్యులు డాక్టర్ లక్ష్మీరమణ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలోని రెండురోజులుగా జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ జివిఎస్.అనంతలక్ష్మి, ఆంగ్ల ప్రొఫెసర్ లక్ష్మీరమణ, అడ్మిషన్స్ డైరక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావులు పాల్గొని ఆంగ్ల వ్యాకరణం, బోధించే విధానాలు, కాలమాన పరిసిత్థులకనుగుణంగా బాషానైపుణ్యాల అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రత్యామ్నాయ పద్ధతుపై వివరించారు. ఈసందర్భంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు అతిధి పరీక్షల విభాగాధిపతి డాక్టర్ ముత్తారెడ్డి, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సబితా బెలావల్‌ల చేతుల మీదుగా ధృవపత్రాలను అందజేశారు.

## కేటీఆర్ రోడ్ షో కోసం మేడ్చల్‌లో స్థల పరిశీలన


స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**మేడ్చల్, మే 2. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో ఈ నెల 4న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ నిర్వహించనున్న రోడ్ షో కోసం గురువారం పట్టణంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు స్థల పరిశీలన చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా నిర్వహన సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ భద్రారెడ్డి, కౌన్సిలర్లు కొడె మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, నాయకులు భాస్కర్ యాదవ్, నవీన్‌రెడ్డి, పాండు గుప్త, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగవరం గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటి ఎన్నిక


శ్రీరంగవరం గ్రామ బిఆర్ఎస్ నూతన కమిటి సభ్యులు

**మేడ్చల్, మే 2. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామ శాఖ బిఆర్ఎస్ నూతన కమిటిని గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటి అధ్యక్షుడుగా బాల్‌రాజ్, ఉపాధ్యక్షులుగా అశోక్, రవి, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కార్యదర్శిగా మాధవరెడ్డి, కోశాధికారిగా సత్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్‌గా జనార్ధన్ గౌడ్, కన్వీనర్లుగా బాలకృష్ణ, కుమార్, సలహదారులుగా రంగారెడ్డి, రాములు, రాజిరెడ్డి, బాలేష్, చంద్రశేఖర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా బిక్షపతి, యూత్ అధ్యక్షుడుగా డి వినోద్, ఉపాధ్యక్షుడుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ వినోద్, కార్యదర్శిగా రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి వెంకటేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఉపాధ్యక్షులు వెంకటేష్, రఘుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు హరత్‌రెడ్డి, నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ, శేఖర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి నచ్చక...

### బీఆర్ఎస్ పార్టీలో చేరిన గట్టుపల్లి మాజీ ఉపసర్పంచ్ కృష్ణనాయక్

**మహేశ్వరం, మే 02 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి నచ్చక గట్టుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కృష్ణనాయక్ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజునాయక్, మండల యూత్ అధ్యక్షులు శ్రీను, గట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శంకరయ్య, పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం, సాజీత్, విష్ణువర్ధన్‌రెడ్డి,శేఖర్, రవి నాయక్, దేవ్లనాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణనాయక్‌కు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు


సంత్‌సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## సంత్ సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

**ఆమనగల్లు, మే02, ప్రభాతవార్త:** బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని బీఆర్ఎస్ నేత, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హిందూధర్మం గొప్పతనం బంజారాలకు అవగాహన కల్పించి వారి జీవన విధానాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఆమనగల్లు పట్టణంలోని కల్వకుర్తి రోడ్ వైపు గల బంజార భవన్, సంత్ సేవాలాల్ నిర్మాణ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల జడ్పీటీసీలు అనురాధపత్యానాయక్, ఉప్పల వెంకటేశ్‌గుప్త, జర్పుల దశరథ్‌నాయక్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దోనాదుల కుమార్, డీసీసీబీ పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం, కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్యలతో కలిసి సందర్శించారు. అనంతరం సంత్ సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సేవాలాల్ సేవలను ప్రశంసిస్తూ బంజా రాలు దేవుని సమానంగా భావిస్తారని కొనియాడారు. అహింసావాదిగా ఆయన అన్ని వర్గాలకు సేవలందించారన్నారు. బంజార జాతిని సన్మార్గంలో నడిపించేందుకు, మతమార్పిడులను నిరోధించేందుకు సంత్ సేవాలాల్ విశేషంగా కృషి చేశాడన్నారు. అనంతరం పట్టణంలో జరిగిన గిరిజన గర్జనలో ఆయన బయలుదేరారు. కార్యక్రమంలో రాంనుంతల తాజా మాజీ సర్పంచ్ సోనశ్రీనునాయక్, ఎంపీటీసీ సరితపంతునాయక్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, కోటపెద్దశ్రీను, అర్జున్‌రావు, ఎంగలి రఘు, చలిచీమల సతీష్, సైదులుగౌడ్, నాటు శివ, హబ్బు, అనీఫ్, రంజిత్, భీమయ్య, దేరంగుల వెంకటేశ్, రమేశ్‌నాయక్, గణేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు


కాం గ్రెస్ కాండువా కప్పుకున్న యువకులు

**బొంరాస్‌పేట్, మే 2, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ మండలం ఎరుపు మల్ల వడిచర్ల లింగంపల్లి గ్రామాలకు చెందిన 25 మంది ముఖ్య నాయకులు కొడంగల్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్ వెంకటరామలుగౌడ్, అంజిల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీ నుంచి 25 మంది కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌పార్టీ మాజా గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి రమేష్‌గౌడ్ వడిచర్ల మాజీ ఉపసర్పంచ్ కృష్ణ రాజశేఖర్‌రెడ్డి అంజయ్య కోట్ల శేఖర్ శ్రీనివాస్ తిరుపతయ్య శేఖర్ తదితరులు చేరారు.

## అన్నిదానాలోకెళ్ల అన్నదానం గొప్పది : ధరణి మాత



**శంషాబాద్, మే 2, ప్రభాతవార్త:** అన్ని దానాలలో కెళ్ల అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టడం మహాభాగ్యం అని శ్రీధర్మగిరి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు ధరణి మాత పేర్కొన్నారు. గురువారం సాయిబాబా మందిరంలలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. దేవాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి కడుపు నిండా అన్నం పెట్టడం కోసం ఆలయ ట్రస్ట్ ఎంతో కృషి చేస్తున్నదని అన్న వితరణ కార్యక్రమానికి పలువురు దాతలు కూడా ముందుకు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆమె పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి శ్రీనుయాదవ్ ఆర్థిక సాయం



**తలకొండపల్లి, మే 2, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం ఇస్రాయిపల్లి గ్రామానికిచెందిన రాచాలపల్లి లక్ష్మయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ అనారోగ్యంతో బుధవారం మరణించాడు. ఈ విషయాన్ని గ్రామ టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిల్ శ్రీనివాస్‌యాదవ్ వారి దహన సంస్కారానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిక కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు జంగయ్య రాజు కిరణ్ నరేష్ శంకరయ్య రవి రాజు రవి ఏమహేష్ రమేష్ తదితరులు ఉన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వెంకటేశం ఇటివల అనారోగ్యంతో మరణించడంతో గురువారం వారికి కుటుంబ సభ్యులకు జిల్లా కో ఆపరేటివ్ సొసైటి తరుపున 50వేల రూపాయల చెక్కును ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,జిల్లా పోలిస్ ప్రెసిడెంట్ అశోక్,కో ఆపరేటివ్ ఎస్పీ ఫయాజ్ అలీ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

# అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, హత్నూర గ్రామస్థులు**

**హత్నూర మే 2, ప్రభాతవార్త:** హత్నూరలోని (గణేష్ మెటల్ ఇండస్ట్రీస్) కంకర క్రషర్, మైనింగ్ మాఫియాపై ఆగడాలను అరికట్టాలని, అక్రమమైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హత్నూరతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు సంయుక్తంగా కలిసి గురువారం హత్నూర తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. హత్నూర గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 116లో సంబంధిత కంకర క్రషర్ యాజమాన్యానికి గతంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కేటాయిస్తే, అనుమతులకు మించి 25 ఎకరాలలో మైనింగ్ పనులు చేపడుతూ కంకరను తరలించారని గ్రామస్థులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ చేపట్టడంతో పాటు ఎక్కువ లోతు, గోతులను తవ్వడం జరిగిందని చెప్పారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ చేయడంతో సమీపంలోని మల్లన్న దేవాలయం మల్లన్న కుంట పూర్తిగా ధ్వంసం అయ్యాయని, సమీపంలోని హత్నూర, బ్రాహ్మణగూడెం, నాగుల్‌దేవులపల్లి గ్రామాల్లోని ఇళ్ల గోడలు బీటలు వారుతున్నాయని, వ్యవసాయ బోరుబావులు ధ్వంసం అయ్యాయని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, తవ్వకాలు సాగించిన (గణేష్ మెటల్ ఇండస్ట్రీస్) కంకరి క్రషర్ యాజమాన్యం దోపిడిపై విచారణ జరిపించి, అక్రమంగా ప్రభుత్వ వనరులను కొల్లగొట్టిన వాటికి లెక్కించి, రికవరీ చేయాలని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు వీరస్వామీగౌడ్, అకుల కిష్టయ్య, నాగప్రభుగౌడ్, నరేందర్, దుర్గేశ్వర్‌రెడ్డి, యాదగిరి, పెంటేష్, నల్లోల్ల పెంటయ్య, శంకర్, మధు, ప్రవీన్‌గౌడ్,నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన తర్వాత మాట్లాడుతున్న పార్టీల నేతలు, గ్రామస్థులు



హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**నంగునూర్, మే 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, నాయకులు పలువురు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిద్దిపేట నియోజకవర్గం పార్లమెంటు ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. మండలంలో బిఆర్ఎస్ నాయకత్వంపై విసుగు చెంది అసంతృప్తితోఉన్న కొంతమంది తాజా మాజీ సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మరికొంత మంది బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. పార్టీలో చేరినవారిలో గట్లమల్యాల తాజా మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కర్ణకంటి రవీంద్రాచారి, బద్దిపడగ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తడిసిన కొండల్‌రెడ్డి, బిజెపికి చెందిన కిష్టయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ గ్రామానికి చెందిన గూడెపు కనకయ్య, వెంకటాపూర్‌కు చెందిన రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, తిమ్మాయిపల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు



మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నేతలు

**మునిపల్లి, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని తక్కడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులను మంత్రి దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు మంగలి చంద్రయ్యతోపాటు గ్రామ అధ్యక్షుడు జురిరి వీరేశం, గురువీర్, మాలిపటేల్ రాజు మాజీ సర్పంచ్ గొల్ల చంద్రయ్య, 100మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిపోయారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



వచనపాటిల్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ నేతలు

**ఝరాసంగం, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు గురువారం జహీరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ కోడలు వచనపాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఝరాసంగంలో ఎంపిటిసిసభ్యురాలు రజినిప్రియ సంతోష్‌పాటిల్ నివాసం వద్ద పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి చేరిన బిఆర్ఎస్ నేతలకు వచన పాటిల్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు ఉమాకాంత్ పాటిల్, విజయేందర్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, బసవరాజ్ పాటిల్, శ్రావణ్‌సింగ్, జగదీష్ పాటిల్, లక్ష్మయ్య, సంగన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ టౌన్, మే 2, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన శుభకార్యాల్లో నారాయణఖేడ్ మాజీ ఎమెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అనంత్‌సాగర్‌లో గ్రామానికి చెందిన నరసింహులు యాదవ్ కుమార్తె నూతనవస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శంకరంపేట్(ఎ) మండలంలోని గోవపి వెంకటాపురంగ్రామంలో శివయ్య కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు ఎంపిపి అధ్యక్షులు జంగం శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు నవాబ్, నాయకులు సురేష్‌గౌడ్, అంజయ్య, అంజాగౌడ్, మల్గొండ, ర్యకాల గోపాల, లక్ష్మయ్య, అశోక్, మల్లేశం పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నేత



బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకునికి కండువా కప్పుతున్న రాంరెడ్డి

**మర్కుక్, మే 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంటలో బుధవారం రాత్రి బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బిజెపిలో చేరారు. ఆయనకు కండువా కప్పి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సింగం సత్తయ్య, రమేష్‌గుప్త, తాడూరి మహేష్‌గౌడ్, ఆర్‌కె.సింగ్, కొమురయ్య యాదవ్, కుంట సత్యం, బోయిని రాజు, సిహెచ్.రాజు, గోపాల్, మధు, మహేందర్, వెంకటేష్, నర్సింలు, ఆంజనేయులు, మల్లేశం, రాములు, బాలరాజు, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మకు బృహస్పతి వానరే పూజలు

**మనూర్, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ తల్లికి గురువారం బృహస్పతి వానరే నవమి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు నాగయ్యస్వామి సిద్దుస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి గురువారం ప్రత్యేక వారంగా కొలుస్తూ ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.



బస్సు యాత్రలో మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

## సంక్షేమాన్ని వదిలిన మోడీని గద్దె దించాలి

### -మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

**జహీరాబాద్, మే 2, ప్రభాతవార్త:** సంక్షేమాన్ని వదలి విద్వేషాలు రెచ్చగొడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ జాగో, టిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సాగుతున్న ఓటర్ల చైతన్య బస్సు యాత్ర గురువారం జహీరాబాద్ పట్టణానికి చేరుకుంది. ఉదయం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో మార్నింగ్ వాకర్స్‌తో, అడ్డ కూలీలతో బస్టాండ్ వద్ద కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో 12 లక్షల కోట్ల రూపాయలను వసూలు చేసి రాష్ట్రానికి నిధులు ఖర్చుచేయలేదన్నారు. 16లక్షల కోట్లను ఆదాని, అంబానీలకు దోచిపెట్టారన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నారని మండి పడ్డారు. బసిల జనగణన చేపట్టడం లేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు కె లక్ష్మీనారాయణ, పద్మజాషా, డిబిఎఫ్ శంకర్, జెవి చలపతిరావు, గోవర్ధన్ రాయ్, జనార్ధన్, పులి కల్పన, నిర్మల, స్వరూప, మాసుద్, సురేష్ తదితరులు ఉన్నారు. బస్సు యాత్రలోమురళి మాట్లాడుతూ గత పదేళ్లుగా అభివృద్ధిని విస్మరించి కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీకి తగు బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

### కోనాపూర్ సొసైటీలో....

## దుర్వినియోగమైన నిధులను రైతులకు ఇప్పించాలి

### టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ డిమాండ్

**రామాయంపేట, మే 2, ప్రభాతవార్త :** మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఉన్న వ్యవసాయ సొసైటీలో అప్పట్లో దుర్వినియోగమైన రెండు కోట్ల 26 లక్షల రూపాయల నిధులను అధికారులు వెంటనే రైతులకు ఇప్పించాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనాపూర్ వ్యవసాయ సొసైటీలో 2020-21 సంవత్సరంలో జరిగినటువంటి కుంభకోణం రెండు కోట్ల 26 లక్షల పైచిలుకు నిధులు దుర్వినియోగం జరిగినట్లు అధికారులు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నిధులను దుర్వినియోగం చేసిన అప్పటి సొసైటీ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి, సీఈఓ గోపాల్‌రెడ్డిపై కోపరేటివ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. కోనాపూర్ సొసైటీ రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండు కోట్ల 26 లక్షల రూపాయలు దుర్వినియోగంపై అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి, రైతులకు డబ్బులను ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. డబ్బులు ఇప్పించని యెడల రైతులతో ధర్నా, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, ఎంపిటీసీ నాగులు, ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ విప్లవకుమార్, మెదక్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు జహీరుద్దీన్, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్దరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం సత్యం, మేగమ్మగారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్



మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

## రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడం సరికాదు

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ

**కొల్చారం, మే 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దాడి నరేష్‌లు మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడం, భారతదేశానికి రక్షణ కవచంగా ఉన్న రాజ్యాంగాన్ని మార్చడం సరికాదని మాల మహానాడు ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్, నర్సాపూర్ మండల అధ్యక్షులు గోవు యాదగిరి, మాల మహానాడు నాయకులు కేశవులు, లక్ష్మణ్, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సీమ హనుమాన్ ఆలయంలో జాగరణ భజనలు

**సిర్గాపూర్, మే 2, ప్రభాతవార్త:**



సీమ ఆంజనేయస్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

మండల పరిధిలోని ఉజలంపాడ్ శివారు లో నూతనంగా నిర్మించిన సీమ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ పస్తహ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి సాంప్రదాయ జాగరణ భజనలు చేశారు. ఈ సందర్భంగా ఏకాంబకు చెందిన అవధూత మహారాజ్ వార్కారి భజనలు, సంకీర్తనలుచేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆద్యాత్మిక విషయాలను వివరించారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులుపెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.

**సీమ ఆంజనేయ విగ్రహ పునఃప్రతిష్టాపన...**

మండలపరిధిలోని ఉజలంపాడ గ్రామ శివారులోని సీమ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామభక్తులు ఆంజనేయస్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు బుధవారం నేత్రపర్వంగా కొనసాగాయి. అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి కరణ్ భారతి మహారాజ్ నేతృత్వంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంలో పూర్ణాహుతి, వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నగేష్ శెట్కార్

**సిర్గాపూర్, మే 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్న ముబారక్‌పూర్ గ్రామంలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నగేష్ శెట్కార్ పాల్గొన్నారు. ముబారక్‌పూర్ గ్రామానికిచెందిన ఏరోళ్ల శరణప్ప కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శరణప్ప కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నగేష్ శెట్కార్‌తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్, నాయకులు మధు తదితరులు ఉన్నారు.

## కష్టపడితే విజయం మనదే : పోగుల రాజు

**చిన్నశంకరంపేట, మే 2,ప్రభాతవార్త:** ప్రతి కార్యకర్త కష్టపడి చేయాలని అప్పుడే విజయం సాధిస్తామని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. గురువారం మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. ఈ సందర్భంగా బిజెపి అమలు చేసిన కరపత్రాన్ని ఆయన కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, నాగరాజు, మూర్తి శంకర్, యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**దళిత సంఘాల ఐక్యకార్యాచరణ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం**

**సిద్దిపేట రూరల్, మే 2, ప్రభాతవార్త:** మనిషిని మనిషిగా చూడకుండా నిరాకరించిన మనువాదాన్ని ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దళిత సంఘాల ఐక్యకార్యాచరణ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగాన్ని రక్షించే పార్టీలకు మాత్రమే ఓటు వేయాలని రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడిద్దామన్నారు. దేశ వ్యాప్తంగా దళిత, గిరిజనులపై అనేక దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాజ్యాంగ రక్షణ ప్రచారోద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్య, ఉద్యోగం, అస్తులు, సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు. ప్రజా సంఘాల నాయకులు జగన్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య తదితరులు మాట్లాడారు. సదస్సులో బీడ రాయుడు, పల్లెటూరి ప్రసాద్, కోదాటి శ్రీనివాస్, రవిబాబు, కాశపాక రాజేందర్, బీమ్‌రావ్, ప్రశాంత్, నవీన్‌గౌడ్, కామన్ నగేష్, జంగిరపుఉ ఎల్లేష్, శ్రీనివాస్ యాదవ్, రాజలింగం, శ్రీనివాస్, చింతల మల్లేశం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రం



బేతాళ స్వామికి జాతర పార్టీ బండ్లు తిరుగుతున్న దృశ్యం

## ముగిసిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

### -వేలాదిగా బేతాళుడిని దర్శించుకున్న భక్తులు

**అల్లాదుర్గం, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ బేతాళస్వామి జాతర ఉత్సవాలు గురువారంతో ఘనంగాముగిసాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా నిత్యం గ్రామంలోని గ్రామ దేవతలకు బోనాలు నిర్వహించి రథాలను ఊరేగించారు. జాతర ముగింపును పురస్కరించుకుని గురువారం ఉదయం 8 గంటలకు పాచిబండ్లు కార్యక్రమంతో బేతాళ స్వామి జాతర ముగింపును ముగించారు. జాతర ఉత్సవాలను తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. పాచిబండ్లన అందంగా ముస్తాబుచేసి ప్రతి బండిముందు డోలు వాయిద్యాలతో, పోతురాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలో జారత సందడిగా మారింది. బేతాళ ఆలయం చుట్టూ అందంగా అలంకరించిన బండ్లు 5 మార్లు ప్రదక్షిణలు, పోచమ్మ ఆలయం చుట్టూ జాతర బండ్లను తిప్పడం చూపరులను ఆకట్టుకుంది. వారం రోజుల పాటు జరిగిన జాతర ఉత్సవాలను తిలకించేందుకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఉత్సవాలన తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న నేతలు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, మే 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధికూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి కూలీలకు అన్నివిధాలా సౌకర్యాలు కల్పించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు తాగునీరు,టెంట్‌ను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ రాందాస్‌గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రసన్న సుధాకర్‌రెడ్డి, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేసిన బిజెపి

### జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్

**వర్గల్, మే 2 (ప్రభాతవార్త):** కేంద్రంలో అధికారం కోసం బిజెపి సర్కార్ రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గురువారం వర్గల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్ సారధ్యంలోని రేవంత్ సర్కార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాను సస్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతు లభిస్తోందని స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే రూ. 2 లక్షల పంట రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం తదితర హామీలు గుప్పించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఎద్దేవ చేశారు. గజ్వేల్ అభివృద్ధికి గత బిఆర్ఎస్ సర్కార్ రూ.170 కోట్లు మంజూరు చేయగా, ఆ పనులు రద్దు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కష్టాలకు కాంగ్రెస్ అస్తవ్యస్త విధానాలే కారణమని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంతో బీడు భూములు సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు. అధికారం, డబ్బు, పదవులు పొందిన కొందరు నేతలు పార్టీ మారుతున్నారని పేర్కొన్నారు.

## ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయండి : ఎమ్మెల్యే



ప్రజాప్రతినిధులు నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, మే 2 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం వేగవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార శైలిని అడిగి తెలుసుకున్నారు. బూత్‌స్థాయి సమావేశాల ద్వారా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఉదయం, సాయంత్రం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించాలని కోరారు. నాలుగేళ్లలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరించడంతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలని కోరారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కాటా రాజుగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని నందినిని సన్మానించిన బిజెపి నాయకులు

**కొల్చారం, మే 2 ప్రభాతవార్త:** కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన ఎరుకుల నందిని పదవతరగతిలో 10/10 జీపీఏ సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలవడంతో గురువారం శాలువాతో సన్మానించారు. అదేవిధంగా నందిని ఉన్నత చదువుల కోసం నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, రంగంపేట్ బూత్ అధ్యక్షులు గిరి, పోచేందర్, గంగరాజు, బీజేపీ నాయకులు గుండు నాని, వెంకట్, రవితేజ, దుర్గేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని నందినిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు